1St Year Happy Work Anniversary.

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health

Best for Readers

THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 162 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 162 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 28 April 2025 PAGES : 8 PRICE : 3/-

## షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు బిగ్ షాక్.. భూ కేటాయింపులపై సమగ్ర విచారణకు ఆదేశించిన పవన్ కల్యాణ్

వైసీపీ హయాంలో షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు అటవీ భూముల కేటాయింపు

సత్వరమే నివేదిక ఇవ్వాలని ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

49.8 ఎకరాలను షిర్డిసాయి సంస్థకు రూ.42.48 కోట్లకు కట్టబెట్టిన వైనం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 27)

షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు పీసీసీఎఫ్‌కు ఆదేశాలిస్తూ విచారణ చేసి సత్వరమే నివేదిక అందజేయాలని సూచించారు. షిర్డిసాయి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ భూముల క్రమబద్ధీకరణ చట్టం 1980 నిబంధనలు పూర్తిగా విస్మరించారని, అటవీ చట్టాలను ఉల్లంఘించి కేటాయింపులు జరిపారని వచ్చిన మీడియా కథనాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించి అధికారులతో సమీక్షించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, కేటాయింపుల ప్రక్రియపై వివరాలు ఇవ్వాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

జగన్ ప్రభుత్వ హయాంలో కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీపంలోని ఐటీ సెజ్ భూములను డీనోటిఫై చేయించి దానిలో 49.8 ఎకరాలను షిర్డిసాయి సంస్థకు రూ.42.48 కోట్లకు నామమాత్రపు ధరకు కట్టబెట్టారు. ఆ భూముల విలువ ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం రూ.150 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఈ భూముల్లో షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ శుచి అల్లాయ్స్ అండ్ కండక్టర్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ స్థాపించింది.అయితే విలువైన భూములను షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు అతి తక్కువ ధరకు కట్టబెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పులివెందులకు చెందిన న్యాయవాది మిగతా 2లో

## విశాఖ ఏఎంసీలో శతాబ్ది భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

విశాఖ ఆంధ్ర వైద్య కళాశాలలో (ఏఎంసీ) శతాబ్ది భవనం ప్రారంభం

ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ

పూర్వ విద్యార్థులు సమకూర్చిన రూ.45 కోట్లతో నిర్మాణం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 27)

ఆంధ్రప్రదేశ్ వైద్య రంగంలో విశిష్ట స్థానం కలిగిన విశాఖపట్నంలోని ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన 'శతాబ్ది భవనాన్ని' ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. కళాశాల పూర్వ విద్యార్థులు తమ సంస్థ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ భవన నిర్మాణానికి పూనుకోవడం విశేషం.పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన ఈ నూతన అలుమ్ని భవనం, ఆధునిక హంగులతో రూపుదిద్దుకుంది. దీనిని ఈస్ట్, వెస్ట్ బ్లాకులుగా నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి మొత్తం నాలుగు అంతస్తులున్న ఈస్ట్ బ్లాక్‌లో, కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరిన వారి వివరాలు, చిత్రపటాలతో కూడిన గ్యాలరీ, ఒక గ్రంథాలయం, విద్యా సంబంధిత మిగతా 2లో

## కస్తూరి రంగన్‌కు ప్రధాని మోదీ నివాళి..

దేశానికి ఆయన సేవలు చిరస్మరణీయం

ఇస్రో మాజీ చీఫ్, ప్రముఖ శాస్త్రవేత్త డా. కె. కస్తూరి రంగన్‌కు ప్రధాని మోదీ నివాళి

'మన్ కీ బాత్' కార్యక్రమంలో కస్తూరి రంగన్ సేవలను కొనియాడిన ప్రధాని

శాస్త్ర, విద్యా రంగాలు, అంతరిక్ష కార్యక్రమాల్లో ఆయన కృషి అపారమని ప్రశంస

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 27)

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ ఛైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయనకు నివాళులర్పించారు. ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో మాట్లాడుతూ.. దేశం ఒక గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర, విద్యా రంగాలకు, ముఖ్యంగా భారత అంతరిక్ష కార్యక్రమాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో కస్తూరి రంగన్ చేసిన విశేష కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని మోదీ అన్నారు. ఆయన నాయకత్వంలో ఇస్రోకు నూతన గుర్తింపు లభించిందని, ఆయన మార్గదర్శకత్వంలో పురోగమించిన అంతరిక్ష కార్యక్రమం దేశానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును తెచ్చిపెట్టిందని కొనియాడారు. ప్రస్తుతం భారత్ ఉపయోగిస్తున్న మిగతా 2లో



## కశ్మీర్ అభివృద్ధిని ఓర్వలేకే ఉగ్రదాడి.. పహల్గాం ఘటనపై ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 27)

మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమం 121వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీమాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి తనను ఎంతగానో కలచివేసిందని.. ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ.. ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని.. ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. జమ్మూకశ్మీర్ సాధిస్తున్న అద్భుత పురోగతిని చూసి ఓర్వలేకే.. ఉగ్రవాదులు అమాయకులపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు."జమ్మూ కశ్మీర్‌లో శాంతిని స్థాపించేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. యువత ఉద్యోగాల వైపు వెళు న్నారు. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యాటకం పెరుగుతోంది. ఇదంతా చూసి మన శత్రువులు ఓర్చుకోలేకపోయారు. కశ్మీర్‌ను మరోసారి నాశనం చేయాలనుకున్నారు" అని మోదీ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని.. దాడికి పాల్పడిన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధిస్తామని ప్రధాని పునరుద్ఘాటించారు.ఉగ్రవాదంపై చేస్తున్న యుద్ధంలో దేశ ఐక్యత, 140 కోట్లమంది ప్రజల మద్దతు భారత సైన్యానికి అతిపెద్ద బలమని పేర్కొన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయన్నారు. భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ అన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని హెచ్చరించారు.

## కాసుల్లేని పాక్ కయ్యానికి సిద్ధమా?



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 27)

"తిండి లేకపోతే గడ్డి తినైనా బతుకుతాం.. అవసరమైతే ఆకలితో మాడుతాం. కానీ అణ్వాయుధాలు మాత్రం తయారుచేసి తీరుతాం" అని నాటి పాకిస్థాన్ ప్రధానమంత్రి జుల్ఫీకర్ అలీ భుట్టో ప్రకటించారు. ఆయన నాడు అనుకున్నదే జరిగింది. నేడు పాక్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయి కానీ.. అన్నవస్త్రాలకు మాత్రం తీవ్ర కొరత ఏర్పడింది. స్వీయ తప్పిదాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ.. దివాళా అంచుకు చేరింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి, చిరకాల మిత్రదేశం చైనా పుణ్యమా అని కొద్దిగా తెప్పరిల్లింది. కానీ ప్రమాదం ఇంకా పూర్తిగా తొలగిపోలేదు. ఇలాంటి స్థితిలో భారత్‌తో స్వల్పకాల యుద్ధం చేసినా పాక్ ఆర్థిక వ్యవస్థ నిండా మునగడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు.

**ధనిక దేశం నుంచి..** దాదాపు 50 ఏళ్ల కిందట పాకిస్థాన్.. దక్షిణాసియాలో ధనిక దేశం. స్వాతంత్ర్యం వచ్చాక ఆ దేశం మంచి ఆర్థిక వృద్ధిని కనబరచింది. ముఖ్యంగా 1960, 1970లలో ఇది ప్రస్ఫుటంగా కనిపించింది. బలమైన ఆర్థిక నిర్వహణ, భారీగా విదేశీ సాయం, వ్యవసాయం, పారిశ్రామిక మిగతా 2లో

## చరిత్రకారుడు ఎం.జి.ఎస్.నారాయణన్ కన్నుమూత

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 27)

భారత చరిత్ర పరిశోధన మండలి (ఐసీహెచ్‌ఆర్) మాజీ అధ్యక్షుడు, ప్రముఖ చరిత్రకారుడు ఎం.జి.ఎస్.నారాయణన్ (93) శనివారం తుదిశ్వాస విడిచారు. కేరళలోని కోళికోడ్ జిల్లా, మలపరంబలోని స్వగృహంలో వార్ధక్య సమస్యలతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేసిన ఎం.జి.ఎస్.నారాయణన్ 1976-1990ల మధ్య కాలికట్ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగాధిపతిగా విధులు నిర్వహించారు. 2001-2003 మధ్య ఐసీహెచ్‌ఆర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. పురాణేతిహాసాలను కల్పనలుగా కొట్టివేయలేదనీ, అవి మన సమాజంలో గొప్ప పాత్ర పోషించాయని నారాయణన్ పేర్కొంటూ, వాటిని భారత చరిత్రలో అంతర్భాగాలుగా గుర్తించారని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తెలిపారు. ఒక దశలో ఎం.జి.ఎస్ వామపక్ష భావజాలాన్ని వ్యతిరేకించినా, సంకుచిత ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరించాల్సిందిగా మితవాదుల నుంచి వచ్చిన ఒత్తిళ్లనూ ప్రతిఘటించారన్నారు. సంఘ్ పరివార్ వల్ల మిగతా 2లో



## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో తమిళనాడు నేత రాధాకృష్ణన్ భేటీ ..'కరుంగాలి కంబు' బహుకరణ

పవన్ కల్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తమిళనాడు నేత రాధాకృష్ణన్

పర్యావరణ పరిరక్షణ పోరాటాలను పవన్‌తో పంచుకున్న రాధాకృష్ణన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 27)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రచయిత, పర్యావరణ పోరాట నేత కె.ఎస్. రాధాకృష్ణన్ శనివారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వర్తమాన తమిళనాడు రాజకీయాలు, భాషా సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలపై చర్చించారు. పర్యావరణ పరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై కేరళ ప్రభుత్వంతో సాగిన న్యాయ పోరాటంలో తన పాత్రను రాధాకృష్ణన్ పవన్‌కు తెలియజేశారు.పశ్చిమ కనుమలలో పర్యావరణ పరిరక్షణకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో చేసిన పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాజకీయంగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత కరుణానిధి, నెడుమారన్, ఈవీకే సంపత్ లాంటి నాయకులతో ఉన్న అనుబంధాన్ని ఆయన ప్రస్తావించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌ను సత్కరించి 'కరుంగాలి కంబు'ను రాధాకృష్ణన్ బహుకరించారు. కరుంగాలి కంబుకి ఇరువైపులా పవిత్రమైన పంచలోహాలతో కూడిన క్యాప్స్ ఉంటాయని ఆయన తెలిపారు. కాగా, ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## భారత్‌పై దాడికోసం 130 అణు బాంబులు

### పాక్ మంత్రి ప్రేలాపనలు



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 27)

భారత్‌పై దాడి చేసేందుకే 130 అణుబాంబులు సిద్ధంగా ఉంచినట్లు పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ బహిరంగ బెదిరింపులకు దిగారు. వీటితోపాటు ఘోరీ, షహీన్, ఘజ్నవి క్షిపణులు కూడా ఉన్నాయన్నారు. భారత్ సింధూ జలాలను నిలిపివేస్తే.. పూర్తి స్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు దేశంలోని వివిధ రహస్య ప్రాంతాల్లో భద్రపర్చామని.. భారత్ కవ్విస్తే దాడికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. "మా వద్ద ఉన్న ఆయుధాలు, క్షిపణులు ప్రదర్శన కోసం కాదు. అణ్వాయుధాలను ఎక్కడ ఉంచామో ఎవరికీ తెలియదు. మా బాలిస్టిక్ క్షిపణులు మిమ్మల్ని (భారత్‌ను) లక్ష్యంగా చేసుకొంటాయి" అని అబ్బాసీ పేర్కొన్నారు. పాకిస్థాన్ నుంచి ఎదురుకానున్న తీవ్ర పరిణామాలను న్యూదిల్లీ ఇప్పటికే అర్థం చేసుకుంటోందని అబ్బాసీ వ్యాఖ్యానించారు. రెండ్రోజులు గగనతలం మూసేస్తేనే భారత వైమానిక రంగం తీవ్ర గందరగోళంలో కూరుకుపోయిందన్నారు. మరో 10 రోజులు ఇలానే చేస్తే ఏకంగా భారత విమానయాన సంస్థలు దివాలా తీస్తాయని చెప్పారు. అంతేకాదు.. ఇబ్బందులు ఎదుర్కోవడానికి తామూ సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు.అంతకు ముందురోజే పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఉగ్రవాదులకు మద్దతు, శిక్షణ, ఉగ్రసంస్థలకు ఆర్థిక సహకారం వంటి చెత్త పనులన్నీ పశ్చిమదేశాల కోసం చేశామని అంగీకరించారు. ఇది పొరపాటేనని, ఆ పర్యవసానాలతో తమ దేశం ఇబ్బందులకు గురవుతోందని వాపోయారు. జమ్మూకశ్మీర్ పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రదాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా "ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటీ?" అని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. "అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది. ఆపై 9/11 దాడుల తర్వాత ఇదే పరిస్థితి ఎదురైంది. పాక్‌లోని గత ప్రభుత్వాలు తప్పులు చేశాయని భావిస్తున్నాను" అని అన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### విశాఖ ఏఎంసీలో శతాబ్ది భవనాన్ని
# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

కార్యకలాపాల కోసం ఒక అంతస్తు, కెఫెటేరియా వంటివి ఏర్పాటు చేశారు. వెస్ట్ బ్లాక్‌లో సుమారు 600 మంది ఆశీనులయ్యే సామర్థ్యంతో అత్యాధునిక సౌకర్యాలున్న సమావేశ మందిరం నిర్మించారు. ఈ భవన నిర్మాణం కళాశాల అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ వైద్య కళాశాలలో విద్యాభ్యాసం చేసి, ప్రస్తుతం దేశ విదేశాల్లో ఉన్నత వైద్య నిపుణులుగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ కృతజ్ఞత చాటుకుంటూ సుమారు రూ.45 కోట్ల నిధులను సమకూర్చారు. ఈ నిధులతో అత్యాధునిక సదుపాయాలతో కూడిన రెండు బ్లాకులను శతాబ్ది భవనంగా నిర్మించారు.

ఆంధ్ర వైద్య కళాశాల స్థాపించి 2023 జులై నాటికి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, అదే ఏడాది అక్టోబరు నెలలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈ నూతన భవన సముదాయాన్ని పూర్వ విద్యార్థులు నిర్మించి, కళాశాలకు అంకితం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ భవనాన్ని ప్రారంభించి, పూర్వ విద్యార్థుల సేవానిరతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆహారమే ఔషధం కావాలి: చంద్రబాబు**

ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, ప్రజలు తమ ఆహారాన్నే ఔషధంగా, వంటగదిని ఒక వైద్యశాల (ఫార్మసీ)గా భావించాలని పిలుపునిచ్చారు. రాబోయే పదేళ్లలో ప్రజల ఆరోగ్యం, వైద్య అవసరాలు ఎలా ఉండాలనే దానిపై ఇప్పటి నుంచే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, ముఖ్యంగా సాంకేతికత, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణలో ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ సరైన ఆహార నియమాలు పాటించాలని సూచించారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. కేజీహెచ్‌లో సుమారు రూ.60 కోట్ల వ్యయంతో లెవల్-2 క్యాన్సర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కేజీహెచ్‌ను సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి చికిత్సకు కీలక కేంద్రంగా గుర్తించిందని, దీనిని ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా తీర్చిదిద్దాలనేది తమ ఆకాంక్ష అని ఆయన అన్నారు. ప్రతిష్ఠాత్మక దిల్లీ ఎయిమ్స్ తరహాలో కేజీహెచ్‌ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## కస్తూరి రంగన్‌కు ప్రధాని మోదీ నివాళి..

అనేక ఉపగ్రహాలు కస్తూరి రంగన్ పర్యవేక్షణలోనే ప్రయోగించిన విషయం గుర్తు చేసుకున్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రూపకల్పనలో డాక్టర్ కస్తూరి రంగన్ కీలక పాత్ర పోషించారని ప్రధాని తెలిపారు. 21వ శతాబ్దానికి అనుగుణంగా, భవిష్యత్ దృక్పథంతో కూడిన విద్యా వ్యవస్థ ఆవిష్కరణకు ఆయన ఎంతో దోహదపడ్డారని పేర్కొన్నారు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన, ఆవిష్కరణలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మోదీ అన్నారు. దేశ నిర్మాణం కోసం కస్తూరి రంగన్ అందించిన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని చెబుతూ ప్రధాని ఆయనకు వినమ్ర నివాళులర్పించారు. అంతకుముందు, శుక్రవారం కూడా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా కస్తూరి రంగన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, దేశ శాస్త్ర, విద్యా రంగ ప్రస్థానంలో ఆయనొక శిఖర సమానులని అభివర్ణించిన విషయం తెలిసిందే.

## కాసుల్లేని పాక్ కయ్యానికి సిద్ధమా?

వృద్ధిపై దృష్టి వంటి అంశాలు బాగా కలిసొచ్చాయి.

నేడు పాక్.. దక్షిణాసియాలోనే అత్యంత పేద దేశాల్లో ఒకటిగా మారింది. దుష్పరిపాలన, సైనిక నియంతలు, సీమాంతర ఉగ్రవాదాన్ని దేశ విధానంగా మలచుకోవడం, భారత్‌తో గిల్లికజ్జాలు, ఖరీదైన ఆయుధపోటీ వంటివి ఈ దుస్థితికి దారితీశాయి. కొవిడ్ మహమ్మారితో కుదేలైన పాక్ ఆ తర్వాత ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఆపసోపాలు పడుతోంది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను జైల్లో పెట్టడంతో మొదలైన రాజకీయ సంక్షోభం, బలోచిస్థాన్‌లో వేర్పాటువాదానికి తోడు ఆర్థిక సవాళ్లు ఆ దేశాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి.

ఏమి'టీ' దారుణం?

టీ పొడిని దిగుమతి చేసుకోవడానికి అప్పు చేయాల్సి వస్తోందని.. అందువల్ల టీ వినియోగాన్ని తగ్గించాలని స్వయానా పాక్ ప్రణాళిక శాఖ మంత్రి అహ్‌సాన్ ఇక్బాల్ కోరడాన్ని బట్టి ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దుస్థితిని అర్థం చేసుకోవచ్చు.

2023లో పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో 38.5 శాతానికి చేరింది. ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలోకి వెళ్లిపోయింది. విదేశీ మారకనిల్వలు భారీగా 370 కోట్ల డాలర్లకు పడిపోయాయి. అత్యంత ముఖ్యమైన కొన్ని వస్తువులను.. కొద్దివారాల పాటు దిగుమతి చేసుకోవడానికి మాత్రమే అవి అక్కరకొస్తాయి.

ఉగ్రవాదులకు నిధులు అందిస్తున్న కారణంగా ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్).. ఐదేళ్లుగా ఆ దేశాన్ని 'గ్రే లిస్ట్'లో పెట్టింది. దీంతో రుణాలు దొరకడం కష్టమైపోయింది.

జీడీపీలో 70 శాతానికి ఆ దేశ అప్పులు చేరాయి. ఆదాయంలో 40 నుంచి 50 శాతం.. వడ్డీల చెల్లింపునకే సరిపోతోంది.

## చరిత్రకారుడు
## ఎం.జి.ఎస్.నారాయణన్ కన్నుమూత

దేశంలో అసహనం పెరుగుతోందంటూ 2015లో ఇతర మేధావులతో కలసి ఖండించారని చెప్పారు. పాలకుల ప్రయోజనాల కోసం చరిత్రను ఉపయోగించడానికి ఎం.జి.ఎస్ బద్ధ వ్యతిరేకి అని కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన సతీశన్ తెలిపారు.

## షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు బిగ్ షాక్.. భూ కేటాయింపులపై సమగ్ర విచారణకు ఆదేశించిన పవన్ కల్యాణ్

టి. జయరామ్ సమాచార హక్కు చట్టం కింద అటవీ శాఖకు ఇటీవల దరఖాస్తు చేస్తూ వివరాలు కోరారు. దీంతో ఆ శాఖ వివరాలు అందించింది. షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ నిర్మించిన పరిశ్రమ ప్రాంతం శేషాచలం వన్యప్రాణి అభయారణ్యంగా పీసీసీఎఫ్ తన నివేదికలో పేర్కొంది. ఈ మేరకు జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ)కి నివేదికను కూడా సమర్పించింది. సదరు పరిశ్రమ తమ శాఖ పరిధిలోని భూములలో వన్య, అటవీ చట్టాలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టారని తాజాగా గుర్తించారు. అటవీశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసినట్లు గుర్తించిన అధికారులు సదరు సంస్థకు నోటీసులు జారీ చేశారు. ఈ విషయం మొత్తం మీడియాలో రావడంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించి విచారణకు ఆదేశించారు.

## కర్రెగుట్ట ఆపరేషన్
## మావోల భారీ సొరంగం బట్టబయలు

**సుమారు 1000 మంది తలదాచుకునే సామర్థ్యం, నీటి వసతి ఉన్నట్లు నిర్ధారణ**
**ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆరో రోజూ కొనసాగుతున్న కూంబింగ్**
**బలగాల రాకకు ముందే మావోయిస్టులు స్థావరం మార్చినట్లు అనుమానం**

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 27)

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న 'ఆపరేషన్ కగార్'లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మావోయిస్టులకు చెందిన ఒక భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి. గత ఆరు రోజులుగా విస్తృతంగా కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా ఈ రహస్య స్థావరం వెలుగు చూసింది. దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు ఒకేసారి తలదాచుకునేందుకు వీలుగా ఈ సొరంగం నిర్మించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నట్లు భావిస్తున్న ఈ సొరంగం లోపల విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాట్లు, మైదానం వంటి ప్రదేశాలతో పాటు కీలకమైన నీటి సదుపాయం కూడా ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఈ ఆధారాలను బట్టి మావోయిస్టులు కొద్ది కాలంగా ఇక్కడే మకాం వేసి కార్యకలాపాలు సాగించి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. మూడు రాష్ట్రాల (తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర) సరిహద్దుల్లో విస్తరించి ఉన్న కర్రెగుట్ట ప్రాంతం వ్యూహాత్మకంగా మావోయిస్టులకు కీలకమైనది. అయితే, భద్రతా బలగాల రాకను ముందుగానే పసిగట్టిన మావోయిస్టులు ఈ సొరంగాన్ని ఖాళీ చేసి వేరే ప్రాంతానికి మకాం మార్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సుమారు 20,000 మంది భద్రతా సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా సహా పలువురు కీలక నేతలు ఈ ప్రాంతంలోనే ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బలగాలు గాలింపును ముమ్మరం చేశాయి. ప్రతికూల వాతావరణం, ఎండ తీవ్రత, భారీ వర్షం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ బలగాలు ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. మరోవైపు, ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేసి, చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం కర్రెగుట్ట ప్రాంతం భద్రతా బలగాల ఆధీనంలోకి వస్తుండగా, ఆపరేషన్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది.

### నామినేటెడ్ పదవులలో
# విశ్వబ్రాహ్మణులకు ప్రాముఖ్యత ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 27)

కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో విశ్వబ్రాహ్మణులకు ప్రాముఖ్యత ఇవ్వాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి కోరారు. ఆదివారం పొదిలి పట్టణంలోని సామంతపూడి నాగేశ్వరరావు టింబర్ డిపోలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు కూడా అత్యధిక మంది ఓట్లు వేసి గెలిపించారు. కావున విశ్వబ్రాహ్మణలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే దిశగా పొదిలి ప్రాంతం నుండి రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను కోరుతున్నామన్నారు. అలాగే గత ప్రభుత్వంలో కూల్చివేయబడిన ఆరామ క్షేత్రాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రకాశం జిల్లాలో 10 తరగతిలో 500 మార్కులు, ఇంటర్‌లో 850 పైగా మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు అందించి అభినందన కార్యక్రమం పొదిలి విశ్వబ్రాహ్మణ సంఘం సహకారంతో త్వరలో ఏర్పాటు చేయబడతుందని సామంతపూడి నాగేశ్వరరావు అన్నారు. మర్రిపూడి సంఘ నాయకులు ఈదుమూడి రవి ప్రసాద్, ప్రసాద్, వినుకొండ శ్యామల, రాష్ట్ర నాయకులు పొన్నపల్లి బ్రహ్మానందం, చందలూరి శేష బ్రహ్మాచారి, దొడ్డేటిపల్లి రామేశ్వరాచారి, దర్శి దొడ్డుజు విశ్వనాథచారి, నిమ్మకూరు మాల్యాద్రి, కనిగిరి అద్దంకి అజయ్ కుమార్, తువ్వపాటి జనార్ధనచారి, కార్పెంటర్ సంఘ అధ్యక్షులు రాచర్ల శేఖర్, గుత్తికొండ కళ్యాణ్, వడ్లమాని నారాయణ, వివిధ మండలాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

### గిరిజనుల ఆత్మీయ సమావేశంలో
# ముఖ్యఅతిథిగా వడితే శంకర్ నాయక్

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 27)



గిరిజనుల హక్కుల సంరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేసేందుకు పల్నాడు జిల్లా మాచర్ల నుంచే శంకరావం మోగిస్తున్నట్లు గిరిజన ప్రజా సమైక్య వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎస్ టి కమిషన్ సభ్యులు వడితే శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలో సాగర్ రింగ్ రోడ్ ప్రాంతంలోనీ వైభవ్ రెసిడెన్సి లో ఉమ్మడి గుంటూరు జిల్లా గిరిజన అధ్యక్షులు నున్నావత్ రంగా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వినుకొండ మాచర్ల ప్రాంతంలో గిరిజనులు అత్యధికంగా ఉన్న గిరిజనుల హక్కులను రద్దు చేసి జనరల్ స్థానాలకు తీసుకొచ్చారన్నారు. ఆ తరువాత తండాలను. గుడాలను. పట్టించుకోకపోవడం వలన ఇప్పటికి పోరాటం చేసే పరిస్థితి నెలకొందన్నారు. 75 ఏళ్ల క్రిందట స్వతంత్రం వస్తే గిరిజనులు ఇప్పటికీ స్వతంత్రంగా బ్రతకలేని స్థితిలో ఉన్నారన్నారు. మైదాన ప్రాంతంలో లక్షల మంది గిరిజనులు ఉంటే ఒక్క సీటు కూడా గిరిజనులకు కేటాయించని పరిస్థితి ఉందన్నారు. దీనివలన గిరిజనులలో మార్పు రావడంలేదని ఐక్యత లేక విద్యలో వెనుకబడి ఉన్నందువలనే గిరిజనుల ను మభ్యపెట్టి జెండాలు మోసే వారిగా చేశారన్నారు. ఎన్నికల అప్పుడు మాత్రం పాలకులు భ్రమలు కల్పించి. అధికారం వచ్చినప్పుడు తమను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 12% ఉన్న గిరిజనులకు10%. రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 2026 లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా జిల్లాలను యూనిట్ గా తీసుకోవాలనీ కోరారు. గిరిజనుల అన్ని సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా చేయబోయే పోరాటంలో భాగంగా ఆయా జిల్లాలలో సమావేశాలు నిర్వహించి విజయవాడలో లక్ష మందితో సభ నిర్వహించి గిరిజనుల సత్తా సాటుతామని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను పరిరక్షించేందుకు గిరిజనుల హక్కుల సాధన. అభివృద్ధి ధ్యేయంగా తాము పోరాటం కొనసాగిస్తామన్నారు. గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించలేని ప్రభుత్వం వడ్డెర. బోయ. కులాలను ఎస్టీలో చేర్చే ప్రయత్నాలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మండలి పెద్ద మల్లు స్వామి, అచ్చమకుంట రవి, ఎంపీటీసీ బ్రహ్మయ్య, ఆర్ బ్రహ్మయ్య, సర్పంచులు కేతావత్ శ్రీను, రామవత్ మంత్రు నాయక్, ఒంగోలు సైదా నాయక్, కొర్ర అంజి నాయక్, బానావత్ అచ్చు నాయక్, చిన్న శ్రీను నాయక్, ఆయా తండాలు గుడాల నుంచి వందలాదిగా తరలి వచ్చారు.

# జిల్లా గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)

జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలు నందు ఆదివారం చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. అనంతరం పిల్లలతో నీతి కథలు సొంతంగా చెప్పించటం, చదివించడం జరిగింది. అనంతరం ఉప గ్రంథ పాలకురాలు కోటేశ్వరి మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరం జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలు నందు 28.04.2025 నుండి 06.06.2025 వరకు ఉచిత వేసవి శిక్షణా తరగతులు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు (15 సంవత్సరముల వయస్సు లోపు) గల విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించబడునని, ఈ శిక్షణా తరగతులలో స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్, క్యారమ్స్, వివిధ అంశాలు నేర్పించడం జరుగుతుందన్నారు. పై అంశాలలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చుటకు స్వచ్ఛందంగా ఆసక్తి ఉన్న రిసోర్స్ పర్సన్స్ ముందుకు వచ్చి పిల్లలకు శిక్షణ ఇచ్చుటకు, ఈ క్యాంప్ జరిగినంత కాలం పిల్లలకు మజ్జిగ, స్నాక్స్, శీతల పానియాలు అందించటంలో దాతలు ముందుకు వచ్చి వారి పెద్దమనసుతో సహాయ సహకారాలు అందించాలని కోరారు. 28.04.2025 నుండి 06.06.2025 వరకు జరిగే వేసవి శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొనే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి ఇమ్మానుయేలు, యస్ అనిల్ బాబు, పి దయామణి, లక్ష్మి, పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.





## పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన

దాడిని తీవ్రంగా ఖండించిన టీడీపీ నాయకులు

4

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రకాశం రెవెన్యూ వ్యవస్థ పై ప్రజా నమ్మకానికి గండి



**తాజా పోస్టింగ్ వివరాలు..**

డి మంజునాథరెడ్డి సీఎస్‌పురం నుంచి యర్రగొండపాలెం తహశిల్దార్‌గా బదిలీ. కె రవీంద్రారెడ్డి మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి సీఎస్‌పురం తహసీల్దార్‌గా. ఎస్‌ఎల్ నారాయణరెడ్డి ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ నుంచి మద్దిపాడు తహసీల్దార్‌గా. జగదీశ్వరరావు దొనకొండ నుంచి కలెక్టరేట్‌లో పీజీఆర్‌ఎస్ జిల్లా ఆడిట్ సూపరింటెండెంట్‌గా. సిహెచ్ అశోక్ కుమార్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత రాచర్ల తహశిల్దార్‌గా నియామకం. కె కిషోర్ కుమార్ హెచ్‌ఎంపాడు డిప్యూటీ తహసీల్దార్ నుంచి తర్లుపాడు తహశిల్దార్‌గా, అడాక్ ఉద్యోగోన్నతితో కె వెంకటేశ్వరరావు పొన్నలూరు డిప్యూటీ తహశిల్దార్ నుంచి పుల్లలచెరువు తహశిల్దార్‌గా పోస్టింగ్‌లు ఇచ్చారు.

**అవినీతికి పాల్పడిన తహశిల్దార్లకు నాలుగు నెలల్లోనే పోస్టింగులు**
**ప్రజల్లో తీవ్ర ఆగ్రహం...**
**అవినీతి ఆరోపణల మధ్య తిరిగి మరలా పదవులు**

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఏప్రిల్ 27)

ప్రకాశం జిల్లా రెవెన్యూ వ్యవస్థపై ప్రజా నమ్మకానికి మళ్లీ గండిపడింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసీల్దార్లకు నాలుగు నెలల్లోనే తిరిగి పోస్టింగ్లు ఇచ్చిన వ్యవహారం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను రేకెత్తించింది. విచారణలు పూర్తికాకముందే బాధిత అధికారులను కీలక పదవుల్లో నియమించడం ప్రభుత్వ పరిపాలన పై అనేక అనుమానాలకు తావిచ్చింది. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో ఒంగోలు కేంద్రంగా ఏడుగురు తహసీల్దార్లకు శనివారం పోస్టింగ్లు కట్టబెట్టారు. పరిపాలనా సౌలభ్యం పేరుతో నలుగురు తహసీల్దార్లను బదిలీ చేయగా, ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లకు ఉద్యోగోన్నతులు కల్పించారు. ఇదే సమయంలో, అవినీతి ఆరోపణల పై మూడు నెలల క్రితం సస్పెండ్ అయిన కనిగిరి తహసీల్దార్ సిహెచ్ అశోక్ కుమార్‌రెడ్డిని రాచర్ల తహసీల్దార్‌గా నియమించడం తీవ్ర చర్చకు దారి తీసింది.

**ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న రెవెన్యూ వ్యవస్థ**

ప్రకాశం జిల్లాలో రెవెన్యూ వ్యవస్థ మళ్లీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసీల్దార్లకు నాలుగు నెలల్లోనే తిరిగి కీలక పదవులు ఇవ్వడం, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. విచారణలు కొనసాగుతున్నప్పటికీ, బాధిత అధికారులను పునర్నియమించడం ప్రభుత్వ పరిపాలన పై ప్రజల నమ్మకానికి గట్టి దెబ్బ వేసింది.



**ప్రజా వ్యతిరేక స్పందన..**

ఈ పోస్టింగ్‌ల పై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యక్తమవుతోంది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను విచారణలు ముగిసే వరకు పక్కన పెట్టాల్సిన అవసరం ఉన్నా, వారిని తిరిగి పదవుల్లోకి తేవడం ప్రభుత్వ నిబద్ధత పై తీవ్రమైన సందేహాలకు తావిస్తోంది. అవినీతి చేసిన వారిని పరిరక్షించడం ప్రజా హక్కులకు తూటాగా మారింది అంటూ ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. స్వచ్ఛ పరిపాలన పేరుతో ఇచ్చే హామీలు కేవలం హడావుడి మాటలు మాత్రమేనని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

**నైతిక విలువలు పతనం..**

ప్రకాశం జిల్లాలో భూ రికార్డులు, ఆదాయ ధ్రువీకరణలు, జమబందీలపై ఇప్పటికే ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉంది. ఈ తాజా పోస్టింగ్‌లు వ్యవస్థ పైనే కాదు, ప్రభుత్వ బాధ్యత పైన కూడా తీవ్ర అనుమానాలను కలిగిస్తున్నాయి. ప్రజల న్యాయ ఆశయాలకు గండిపడేలా రెవెన్యూ వ్యవస్థ నడుస్తోందని, దీనికి త్వరలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన సమయం....**

ప్రజలు విశ్వసించే స్వచ్ఛ పరిపాలనకు పునాది వేయాలంటే, విచారణలు పూర్తయ్యే వరకు అవినీతి ఆరోపణలున్న అధికారులను బాధ్యతా స్థానాల నుండి దూరంగా ఉంచడం అవసరం. లేదంటే, రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరించలేనంతగా ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని సామాజికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రకాశం జిల్లా పరిపాలన వ్యవస్థపై ప్రభుత్వానికి ఇదే చివరి అవకాశం అని, వెంటనే చర్యలు తీసుకుని ప్రజల నమ్మకాన్ని తిరిగి సంపాదించుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రకాశం జిల్లా రెవెన్యూ వ్యవస్థలో నైతిక విలువలు పతనం కావడమే కాక, ప్రజల న్యాయ ఆశయాలకు గండిపడే విధంగా ఈ పోస్టింగులు మారాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటువంటి వ్యవహారాల పై కూటమి ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాలి మరి...!

# అంతా నా ఇష్టం...!



**ఏరులై పారుతున్న మద్యం**
**ఊరూరా బెల్ట్ షాపులు**
**క్వార్టర్‌కు అదనంగా అక్రమ వసూళ్లు**
**లైసెన్స్ దుకాణాల నుంచి మద్యం తరలింపు**
**మామూళ్ల మత్తులో మార్కాపురం ఎక్సైజ్ సిఐ**

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 27)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ దుకాణాలు రద్దు చేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా అనుమతులతో కూడిన దుకాణాలను లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించి యజమానులకు అప్పజెప్పారు. అప్పటి నుంచి మద్యం పారదర్శకంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయిస్తామని, ఎక్కడ కూడా బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని, కనబడితే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారులు చెప్పారు. అయితే ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది. (తరువాయి 4లో...)

# అసత్య ఆరోపణలకు పేటెంట్, కేరాఫ్ అడ్రెస్ వైకాపా, జగన్

**యువతకు ఉద్యోగాలిచ్చే కంపెనీలకు భూములిస్తే తప్పేంటి?**

**మాజీ బొల్లా ఆరోపణల పైన తీవ్రంగా స్పందించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 27)

లక్షలమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించే సంస్థలకు తక్కువధరకు భూకేటాయింపులు చేస్తే తప్పేంటని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. అసత్య ఆరోపణలకు పేటెంట్, కేరాఫ్ అడ్రెస్ జగన్ అంటూ మం డి పడ్డారాయన. ఆదివారం వినుకొండ పట్టణంలో ఈ మేరకు ప్రెస్‌మీట్ నిర్వహించారు చీఫ్ విప్ జీవీ. రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చాలన్న ప్రయత్నాలు చూసి ఓర్వలేకనే ఇలాంటి దిగజారుడు ప్రచారాలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రధాని మోదీ సభకు వేలాదిమందితో హాజరు...**

2వ తేదీన ప్రధాని మోదీ అమరావతి రానున్నారు. లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట బోతున్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వంటి అతిరథ మహారథులతో గొప్ప కార్యక్రమం జరగబోతోంది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ఈ కార్యక్రమానికి హాజరవు కాబోతున్నాం.

వినుకొండ నియోజకవర్గం, పల్నాడు జిల్లా నుంచి వేలాదిమందిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. లక్షల మందిలో ప్రధానమంత్రి సభ విజయవంతం చేయబోతున్నాం. అభివృద్ధి కార్యక్రమాలు నిర్ణీత సమయంలోగా పూర్తి కానున్నాయి. ప్రపంచంలోనే వినూత్నంగా చంద్రబాబు తీర్చిదిద్దబోతున్నారు. (తరువాయి 4లో...)

# ప్రధాని మోడీ కి ప్రజల ప్రాణాల కన్నా.. ఎన్నికలే మిన్న

**పహల్గామ్ ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యం**
**దేశంలో మనుస్మృతి రాజ్యాంగ అమలు కు బిజెపి ఉరుకులు**
**అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిగా దేశంలోని**
**హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు ఐక్యంగా ముందుకు**
**చంద్రబాబు పాలనలో పారదర్శకత కొరవడింది**
**రాష్ట్రంలో అప్పులపై కూటమి ప్రభుత్వం**
**శ్వేత పత్రం విడుదల చేయాలి**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)

దేశంలో ప్రజల మానప్రాణాల కన్నా, ప్రధాని మోడీకి ఎన్నికలే ముఖ్యమయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశం సందర్భంగా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో (తరువాయి 4లో...)



# అంతా నా ఇష్టం...!



మద్యం సిండికేట్ వ్యాపారులు ఊరికి ఒక ప్రతినిధిని నియమించుకొని అనధికారికంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. అనుమతి ఉన్న మద్యం దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు నేరుగా ఆటోలో ఇతర వాహనాలలో మందును సరఫరా చేసి అధిక ధరలకు విక్రయించి దోపిడీ చేస్తున్నారు. పట్టించుకోవలసిన యంత్రాంగం మామూళ్ల మత్తులో ఉండి ఫిర్యాదులు వస్తున్న అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది.

**పశ్చిమంలో ఊరూరా బెల్ట్ షాపులు**

పశ్చిమ ప్రకాశంలో అనధికారికంగా మద్యం బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారు. అనుమతి ఉన్న దుఖాణాల నుంచి మద్యం కొనుగోలు చేసి బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారు. బెల్టు దుకాణాల్లో సీసాపై అదనంగా 50 నుంచి 100 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని 15 మండలాల్లోని ప్రతి గ్రామంలో మద్యం దుకాణం ఉంది. అన్ని గ్రామాలలో అనధికారికంగా వేలంపాటలు నిర్ణయించుకొని బెల్ట్ షాపులు నియమించుకున్నారు. ఒక్కొక్క బెల్ట్ షాపు వేలం పాటలో 80 వేల నుంచి 7.50 లక్షల వరకు వేలంపాట నిర్వహించినట్లు సమాచారం. మార్కాపురం మండలం అన్ని బెల్ట్ షాపులకు అనుమతి ఉన్న దుకాణాల నుంచి ఆటో ద్వారా మద్యం దుకాణాన్నికి తరలిస్తున్నారు. పట్టణంలో సుబ్బయ్య కాలనీ,సుందరయ్య కాలనీ, ఏకలవ్య ఎస్టేట్, రాజ్యలక్ష్మి కాలనీ తదితర పట్టణ శివారు ప్రాంతంలో మద్యం దుకాణాలు అనధికారికంగా నిర్వహిస్తున్నారు. ఇటీవల మార్కాపురం తర్లపాడు రోడ్డులోని బిసి బాలుర వసతి గృహం సమీపంలో ఒక వ్యక్తి మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో ఎస్టేట్‌లో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. రాజ్యలక్ష్మి కాలనీలో కూడా ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ సంఘటనలు ఉదాహరణగా చెప్పవచ్చు. అంత తెలిసిన ఎక్సైజ్ శాఖ పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడంతో విమర్శలకు దారితీస్తుంది.

**దేవుడి పేరిట దందా :** దేవాలయాలు గ్రామాల అభివృద్ధికి నిధులు అంటూ రాజకీయ నాయకులు కొన్నిచోట్ల బహిరంగంగా వేలం నిర్వహించి ఊర్లో ఒకరిద్దరికీ బెల్టు బాధ్యతలు అప్పగిస్తున్నారు. త్రిపురాంతకం మండలం మిట్టపాలెంలో గొలుసు మద్యం దుకాణం నిర్వహణకు వేలం వేయగా 2.80 లక్షలకు ఒకరు దక్కించుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు కూడా నడుపుతుండడంతో వివాదం తలెత్తింది. దీంతో రాళ్లు కర్రలతో దాడులు చేసుకున్నారు. అదేవిధంగా పాత అన్న సముద్రం, కొత్త ననముద్రం ఎందురిపాలెం, తదితర గ్రామాలలో అనధికారికంగా బెల్ట్ షాపులు విక్రయిస్తున్నారు. పెద్దారవీడు మండలంలోని 19 పంచాయతీల్లో రెండు చోట్ల మద్యం షాపులు ఉండగా మిగతా గ్రామాలలో అక్రమంగా దేవుడు పేరు చెప్పి వేలంపాటల పాడి పార్టీలకు అతీతంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. పుల్లలచెరువు మండలంలో పిడికివారిపల్లి, కొత్తూరు తదితర గ్రామాలలో మద్యం వేలంపాట పాడి బెల్ట్ షాపులు అనధికారికంగా విక్రయిస్తున్నారు. గ్రామాల ప్రజలు ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులకు చెప్పినప్పటికీ పట్టి పడినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులకు ముడుపులు అందడంతో బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు.

**ఫోన్ చేసినా స్పందించని ఎక్సైజ్‌శాఖ అధికారులు :** ఏరులై పారుతున్న మద్యం దుకాణాలపై, వేలంపాట నిర్వహణ, అదనపు వసూళ్ల ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ సిఐని వివరణ కోరేందుకు పలుమార్లు ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఈ వార్తను లోపలి పేజీలో ప్రచురించాలి.

# ప్రధాని మోడీ కి ప్రజల ప్రాణాల కన్నా.. ఎన్నికలే మిన్న

ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కే రామకృష్ణ మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాం లో 28 మందిని ఉగ్రవాదులు పొట్టని పెట్టుకోవటం ప్రతి ఒక్కరు ఖండించాల్సిన విషయం అన్నారు. ఘటనపై కేంద్రం వెంకనే స్పందించి ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా భద్రత లోపాల వైఫల్యాల కారణంగా ఘటన చేసుకుందని ఒప్పుకోవటం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. అయితే ఆ సమావేశంలో ప్రధాని మోడీ హాజరుకాకుండా, బీహార్ ఎన్నికల సమావేశంలో పాల్గొనడం దుర్మార్గమన్నారు. దేశంలో కులాల మాతాల మధ్య చిచ్చుపెట్టి పాలన సాగించాలని చూస్తుందన్నారు. ఉగ్రవాదులు కూడా లౌకికత్వంతో కూడిన భారతదేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ఈ ఘాతకం తలపెట్టిందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తితో టెర్రలిస్టుల భారీ నుండి సయ్యద్ హుస్సేన్ అనే యువకుడు బాధితులను కాపాడేందుకు ప్రయత్నించి బలైయ్యారన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలోని హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు సోదర భావంతో మెలుగుతున్నారన్నారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ రాజ్య కాంక్షను కొనసాగించేందుకు మనుస్మృతి రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో పారదర్శకత లోపించింది అన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు జగన్ పై రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నటుతున్నారని, రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేస్తున్నారని విమర్శించారన్నారు. అలాగే జగన్ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలతో పారదర్శకత లేని ప్రభుత్వం నడిచిందని విమర్శించారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు కూడా జగన్ బాటలోనే పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర రాజధాని అమరావతి పున శంకుస్థాపన కోసం వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోడీని ఆహ్వానిస్తున్నారన్నారు. అయితే మోడీ గతంలో రాష్ట్ర రాజధానికి కేంద్రం నుండి నిధులు కేటాయిస్తాన్ని హామీ ఇచ్చారు అన్నారు. తిరిగి ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు అన్నారు. రాజధాని నిర్మాణం నుండి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దూరంగా జరిగిందన్నారు. ప్రస్తుతం అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి, హెడ్స్ నుండి, కె ఎఫ్ డబ్ల్యూ నుండి రూ. 31 వేలకోట్లను అప్పులు తీస్తున్నారు అన్నారు. మరో రూ. 30 వేల కోట్ల అప్పులు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గోదావరి టు బరం చర్ల ప్రాజెక్టుకు మరో రూ. 80 కోట్లు అప్పు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అప్పులన్నీ రాష్ట్ర ప్రజలపై భారం కాదా అని ప్రశ్నించారు. అప్పులపై కోటపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు పేరుతో పలు కంపెనీలకు రూపాయికి, 99 పైసలకు ఎకరం వంతున కట్ట పెట్టడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు పాలనలో పారదర్శకత లోపించింది అన్నారు. ఇరిగేషన్ రంగానికి అసలు ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. కొద్దిపాటి నిధులతో పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఆగస్టు నెలలో సిపిఐ రాష్ట్ర 28 మహాసభలు ఒంగోలులో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలలో దేశ, రాష్ట్ర రాజకీయాలపై, ప్రజా సమస్యలపై, చేపట్టాల్సిందే కార్యాచరణ పై చర్చ జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభలు జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలకు పేటెంట్, కేరాఫ్ అడ్రెస్ వైకాపా, జగన్

**99 పైసలకే భూకేటాయింపులు పచ్చి అబద్ధం...**

విశాఖ కేంద్రగా టీసీఎస్ ద్వారానే రూ. 1370కోట్ల పెట్టుబడులు, 12వేలమందికి ఉద్యోగాలు రాబోతున్నాయన్న చీఫ్‌విప్ జీవీ ఉరుసు కంపెనీకి 99పైసలకే భూకేటాయింపులన్న వైకాపా విమర్శల్ని ఖండించారు. రూ. 50లక్షల చొప్పున 56 ఎకరాలు, రూ. కోటి చొప్పున 3.5ఎకరా లు ఇచ్చిన వాస్తవాలు దాచి జగన్ అండ్ కో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఇదే జగన్ వైకాపా అయిదేళ్ల పాలనలో కొత్త పరిశ్రమలు ఎందుకు రాలేదో, ఉన్న పరిశ్రమలు ఎందుకు పారిపోయాయో కూడా చెప్పాలని నిలదీశారు.

**జగన్ అంటే నాకేంటి... చంద్రబాబు అంటే ప్రజలకేంటి**

గత తెలుగుదేశం ప్రభుత్వంలో తలపెట్టిన లూలూ, టెంపుల్‌టన్, అమర్‌రాజా విస్తరణలు జగన్ వచ్చాక ఎందుకు ఆగిపోయాయో ఎవరికి తెలియదని ఎద్దేవా చేశారు చీఫ్‌విప్ జీవీ. జగన్ దోపిడీ వేధింపులు, అరాచకాలు, లంచాలకు తాళలేకనే అవన్నీ తరలిపోయాయన్నారు. పెట్టుబడులు పెడతామంటే నాకేంటని అడిగే జగన్‌కు, ఆ పరిశ్రమలు వస్తే ఎంతమందికి ఉపాధి వస్తుందని ఆలోచించే చంద్రబాబుకు పోలిక ఎక్కడని చురకలు వేశారు. ఆ పరిస్థితిని మార్చి గడువు పెట్టి మరీ ఉపాధినిచ్చే సంస్థలకు భూ కేటాయింపులు చేస్తే దానిని కూడా రాజకీయం చేయడం శోచనీ యమన్నారు.

**మద్యం కుంభకోణం బడాబాసులు జైలుకే**

వైకాపా ఆరోపణలకు కౌంటర్లో భాగంగా మద్యం కుంభకోణంపైనా ఘాటుగా స్పందించారు చీఫ్‌వి ప్ జీవీ. సజ్జల శ్రీధర్ రెడ్డి, రాజ్ కసిరెడ్డిని పట్టుకుంటే జగన్ మద్యం కుంభకోణం వాస్తవాలన్నీ వెలుగులో కి వస్తున్నాయన్నారు. దిల్లీలో జరిగిన దానికంటే ఏపీలో 10రెట్ల పెద్దదిగా జగన్ ఏలు బడిలో ఆంధ్రప్రదేశ్‌లో మద్యం అక్రమాలు జరిగాయన్నారు. వారి దోపిడీ కోసమే పెద్దబ్రాండ్లను రాకుండా చేసి మరీ వేల కోట్లు కమీషన్లుగా దండుకున్నారన్నారు. ఆ ముసుగులో లక్షల కోట్లు దోచుకున్నందుకు మూల్యం చెల్లించక తప్పదు. ఈ వెనక ఉన్న వారందరు ఆధారాలతో సహా బయటకు రావడం, జైలుకు పోవడం ఖాయన్నారు.

**దాడుల పై బొల్లా రివర్స్ ప్రచారాలు...**

కూటమి ప్రభుత్వంపై, తనపై వ్యక్తిగతంగా బురద జల్లాలని చూస్తున్నారంటూ స్థానిక మాజీ ఎమ్మె ల్యే బొల్లా బ్రహ్మనాయుడిపైనా ఈ సందర్భంగా విరుచుకుపడ్డారు చీఫ్‌విప్ జీవీ. కొచ్చెర్ల లో జనసేన వారిపై దాడి జరిగితే రివర్స్‌లో ప్రచారం చేస్తున్నారన్నారని, బొల్లాపల్లి, బొమ్మరాజు పల్లి తండాలో తెలుగుదేశం కార్యకర్తలపై దాడి జరిగింది, దెబ్బలు తగిలింది వాస్తవం కాదా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో అవేం చెల్లవన్నారు. వర్గపోరాటాలు, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే ఊరుకోబోమని, పోలీసులు ఉక్కుపాదంతో అణిచి వేస్తా రన్నారు. రౌడీయిజం, గూండాయిజం చేస్తే రౌడీషీట్లు కూడా తెరుస్తారని హెచ్చరించారు.

**పేదల ఇళ్లస్థలాల పేరిట రూ.14కోట్లు దోచుకున్న బొల్లా**

వైకాపా అయిదేళ్లలో వినుకొండ నియోజకవర్గాన్ని పంచుకుని మరీ దోచుకున్న బొల్లా ముఠా పేదల ఇళ్లస్థలాలను కూడా వదల్లేదని, ఆ ఉసురు తగిలే మట్టిగొట్టుకుని పోయారన్నారు జీవీ. రేషన్ బియ్యం, మద్యంషాపుల్లో అడ్డగోలుగా దోపిడీ చేసింది కాక ఊరుకు 7 కి.మీ. ఆవల సొంత భూమినే అడ్డదారుల్లో పేదలకు అంటగట్టి రూ.14కోట్లు బొల్లా జేబుల్లో వేసుకున్నారని, అలాంటి వ్యక్తి మేక వన్నెపులిలా మాట్లాడడం తగదన్నారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చి తెస్తాను అన్న వంద పడకల ఆస్పత్రికి కనీసం నిధులు తేలేక శంకుస్థాపన కూడా చేయని దద్దమ్మలు తన గురించి మాట్లాడడం శోచనీయమన్నారు.

**ఒక్క రూపాయి అవినీతిని నిరూపించగలరా..**

ఇదే సమయంలో తనపై, తమ కుటుంబంపై, తమ శివశక్తి ఫౌండేషన్‌పై మాజీ ఎమ్మెల్యే బొల్లా చేస్తున్న ఆరోపణల్లో ఒక్కదానిని నిరూపించగలరా? ఆధారాలు చూపగలరా అని సవాల్ విసిరా రు చీఫ్‌విప్ జీవీ. కూటమి ప్రభుత్వం వచ్చింది మొదలు గ్రామల్లో శాంతిభద్రతలు, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి పనిచేస్తుంటే బొల్లా మాత్రం పసలేని సోది మాటల చెబుతున్నారన్నారు. ప్రభుత్వ డిస్పెన్సరీలో మందులు అమ్ముకుంటున్నారని చేసిన ఆరోపణలపై ఒక్క ఆధారం చూపిస్తే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకోవడమే తమ విధానమన్నారు. ఇదే సమయంలో ఫ్యాక్షన్ గ్రామాల్లో శాంతికమిటీ వేసి, విశ్రాంత జడ్జిలతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పల్నాడు జిల్లా లో ఫ్యాక్షన్ అన్నది కంటికి కనిపించకుండా పోయేలా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆయుబుఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన

(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 27)

జమ్ము కాశ్మీర్‌లోని పెహల్గాం టూరిస్ట్ స్పాట్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ అర్బన్ కాలనీ లోని 60, 61వ బూత్ ఇంచార్జి ల ఆధ్వర్యంలో కంభం పట్టణంలోని అర్బన్ కాలనిలో కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజలను దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి పాకిస్తాన్ అనుకూల టెర్రరిస్టులు ఈ దారుణ ఘాతకానికి పాల్పడ్డారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని, ఉగ్రవాదులకు ఊరి తీయాలని డిమాండ్ చేశారు. అనంతరం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ భాయి భాయి అని ఉగ్రవాద దాడిలో చనిపోయిన వారి ఆత్మలు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని, కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం అంతమొన్దేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకట రాజు (60వ బూత్ ఇంచార్జి), జేడీ బాబు (61వ బూత్ ఇంచార్జి), కాకర్ల పెద్ద పిచ్చయ్య (కంభం పట్టణ ప్రచార కార్యదర్శి), సిరిగిరి రాజశేఖర్ (ఉర్దూ స్కూల్ కో ఆప్షన్), దండూరి రామకృష్ణ (టీడీపీ నాయకులు), నేదర పల్లి రాము, సీఐటీయూ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# అమరులకు నివాళి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 27)

ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి ఆదివారం సాయంత్రం బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కంబాలపాడు జాఫ్లాపురం రోడ్డులో బెల్లంకొండ కాలేజీ విద్యార్థులతో కలసి ఈ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 26న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అన్నారు. దాడిలో అమరులైనవారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు





# నల్లూరి అధ్యక్షునిగా సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల కమిటీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)

సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) అధ్యక్షునిగా ఆగస్టు 20 నుండి 24వ తేదీ వరకు ఒంగోలులో నిర్వహించే సిపిఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఆహ్వాన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ, సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు పీజే చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కార్యనిర్వహక కార్యదర్శిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ట్రెజరర్ గా సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తో ఆహ్వాన కమిటీ ఎన్నికయింది. అలాగే ప్యాట్రన్ గా ఏపీయు డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, మహా టీవీ అధినేత మారెళ్ళ వంశీకృష్ణ, ప్రముఖ సినీ గాయకుడు




వందేమాతరం శ్రీనివాస్, ప్రముఖ నిర్మాత, నటులు మాదాల రవి, ప్రముఖ సినీ డైరెక్టర్ బాబ్జి, మద్దినేని రమేష్, గడ్డం కోటేశ్వరరావు, ఎన్ అంజయ్య, సిహెచ్ కోటేశ్వరరావు, రావుల వెంకయ్య తో పాటుగా పార్టీ జిల్లా కమిటీ, నియోజకవర్గ కమిటీ, మండల కమిటీ, ప్రజాసంఘాల నాయకులతో ఏకగ్రీవంగా ఏర్పాటయింది.

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 27)

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఆదివారం ఒంగోలు యామిని కంటి హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా స్థానిక తెదేపా నేతలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామంలోని వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిలో శుక్లాలు, పొరలు ఉన్న వారికీ బయట ఆస్పత్రులు కంటే చాలా తక్కువ ధరలో చికిత్స చేయబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈసువలి, మౌలాలి, బడావలి, అశోక్, మాధ్యూస్, నాగయ్య, డి రవీంద్ర, రవి, రూబేను, కాలేషా, అబ్దుల్లా, సర్దార్, ఫకీర్, గ్రామ తెదేపా నేతలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆగస్టు 20 నుండి ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు

**పార్టీ శత జయంతి సందర్భంగా రాష్ట్ర మహాసభలకు ప్రాముఖ్యత**
**రాష్ట్ర నాయకత్వాన్ని అందించడంలో చరిత్ర కలిగిన ప్రకాశం జిల్లా**
**ప్రజలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలి**
**రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశంలో**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)**

ఆగస్టు 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు పోరాటాల పురిటి గడ్డ అయిన ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు నిర్వహించేందుకు సిపిఐ రాష్ట్ర సమితి నిర్ణయించుకున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ శతజయంతి సందర్భంగా ఒంగోలులో జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. వామపక్ష ఉద్యమంలో రాష్ట్రానికి అత్యధిక రాష్ట్ర నాయకత్వాన్ని అందించిన జిల్లా ప్రకాశం జిల్లా అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు, అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకయ్య, 80 రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మానం ఆంజనేయులు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు వంటి రాష్ట్ర నాయకత్వాన్ని అందించిన ఘనత ప్రకాశం జిల్లాది అన్నారు. 92 వసంతాల అన్న నల్లూరి వెంకటేశ్వర్లు నాయకత్వంలో పార్టీ వంద సంవత్సరాల వేడుకలలో, ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల వ్యాపారవేత్తలు తమ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించి రాష్ట్ర మహాసభకు సహకరించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. గతంలో ఎన్నడూ లేనంత విధంగా దేశం సంక్షోభంలో ఉందన్నారు. దేశంలో ఒడిదుడుకులు ఉన్నా, యుద్ధాలు జరిగినా అన్నిటిని తట్టుకొని నిలబడి అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. అయితే కాశ్మీర్లోని పహల్గాం ఘటనతో దేశంలో విష బీజాలు పడినట్లు అర్థమవుతుందన్నారు. టెర్రరిజానికి ఈ ఘటన పరాకాష్ట అన్నారు. అయితే ఈ ఘటనలో సయ్యద్ హుస్సేన్ అనే ముస్లిం యాత్రికులను కాపాడేందుకు శక్తివంచన లేకుండా పోరాడి బలయ్యారు అంటారు. దేశంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు ఐక్యంగా ఉన్నారని తెలిపారు. అయితే ఆ తర్వాత కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ స్వాగతించారు అన్నారు. ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసి దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా భద్రతా లోపం కారణంగానే ఈ ఘటన జరిగిందని ఒప్పుకోవటం శుభపరిణామం అన్నారు. అయితే ఈ సమావేశానికి ప్రధాని మోడీ గైడ్ హాజరై బీహార్ ఎన్నికల సమావేశాలలో పాల్గొనటం దుర్మార్గమన్నారు. మోడీకి దేశ ప్రజల ప్రాణాల కన్నా, ఓట్లకే అధిక ప్రాధాన్యత ఇవ్వటం ప్రతి ఒక్కరూ బిజెపి ఆలోచన తీరును అర్థం చేసుకోవచ్చన్నారు. పాకిస్తాన్ లో బలవర్ బుట్టో సింధు నీటిని ఆపితే రక్తం ఏరులై పారుతోందని రెచ్చగొట్టే ప్రకటనలు చేయటం దుర్మార్గమన్నారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో పారదర్శకత లోపించింది అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రాష్ట్రాన్ని అప్పు ల ఊబిలో నిడుతున్నారని, రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేస్తున్నారని విమర్శించిన చంద్రబాబు నాయుడు, అధికారంలో కూర్చున్న తర్వాత ఆయన చేస్తున్న పని ఏమిటో చెప్పాలన్నారు. వచ్చేనెల రెండవ తేదీన అమరావతి పున శంకుస్థాపనకు ప్రధాని మోడీ వస్తున్నారన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం విధులు అందిస్తుందని గతంలో మోడీ హామీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత కాలంలో ప్రపంచ




బ్యాంకు ద్వారా అప్పులు ఇప్పించి షూరిటీగా మేము ఉంటామని తెలిపారు అన్నారు. ఇప్పుడు తీరా రూ.31 వేల కోట్లను రాజధాని నిర్మాణానికి వరల్డ్ బ్యాంకు నుండి, హెడ్స్ నుండి, కె ఎఫ్ డబ్ల్యు నుండి చేస్తున్నారన్నారు. మరో రూ. 30 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ అప్పులన్నీ రాష్ట్ర ప్రజలపై భారం కాదా అని ప్రశ్నించారు. గోదావరి టు బరంచర్ల ప్రాజెక్టుకు మరో రూ. 80 కోట్లు అప్పులు తెచ్చేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రానికి తెస్తున్న అప్పులపై కూటమి ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీల ఏర్పాటు పేరుతో విశాఖపట్నంలో కేవలం ఒక్క రూపాయికి, 99 పైసలకు ఎకరం భూమి వంతున కట్టు పెట్టడంపై కూటమి ప్రభుత్వం పలు విమర్శలకు తావిచ్చింది అన్నారు. పాలనలో పారదర్శకత లోపించిందన్నారు. ఇరిగేషన్ రంగానికి అసలు ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. కొద్దిపాటి నిధులతో పూర్తయ్యే ప్రాజెక్టులను సైతం నిధులు కేటాయించక నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్నారు. రానున్న రాష్ట్ర మహాసభలలో దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిలు, స్థితిగతులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు తొలిసారిగా ఒంగోలులో నిర్వహిస్తున్న సందర్భంగా పార్టీ నాయకులే కాకుండా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు విజయవంతం కావాలని కోరుకోవడం ఆహ్వానించితగ్గ విషయం అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల చరిత్రలో ఎన్నో అద్భుతమైన పోరాటాలకు శ్రీకారం చుట్టి ప్రజలకు అనేక చట్టాలను తీసుకువచ్చింది అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం సిపిఐ పోరాటాల ఫలితమే అన్నారు. దేశంలో కార్మికులకు యూనియన్లను ఏర్పాటుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకువచ్చింది సిపిఐ అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఐదు రోజులపాటు నిర్వహించే రాష్ట్ర మహాసభలలో ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి దాదాపు వెయ్యి మంది కళాకారులతో, 100 గొంతుకులతో, 100 స్వరాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఓట్లు తెలిపారు. అలాగే ఈ రాష్ట్ర మహాసభలకు జాతీయ, రాష్ట్ర నాయకత్వం హాజరవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మారం ఆంజనేయులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకయ్య, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి సుభాన్ నాయుడు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే నాగేశ్వరరావు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, ఎస్ టి యు నాయకులు రఘునాథ్‌రెడ్డి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పీకే రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదాలతో పాటుగా పలువురు పార్టీ 28 రాష్ట్ర మహాసభల నిర్వహణకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**తమ ఇంటి నుండి ఒక నెల జీతం**
**సీనియర్ జర్నలిస్ట్ బేతాళ శ్రీనివాసరావు**

చిన్నప్పటినుండి సిపిఐ పార్టీ చూపిన మార్గంలో నడిచి ప్రస్తుతం సమాజంలో గౌరవప్రదంగా జీవిస్తున్నానని సీనియర్ పాత్రికేయులు బేతాళ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తమది ఆదర్శ వివాహమని, అందుకు సిపిఐ ప్రేరణ అని తెలిపారు. తన ఇద్దరు పిల్లలు ప్రస్తుతం మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారని, అలాగే తన సతీమణి కూడా గజిటెడ్ స్థాయి ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. సిపిఐ రుణం తీర్చుకునే అవకాశం తనకు సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలులో నిర్వహించడం ద్వారా వచ్చిందని, అందులో భాగంగా తన కుటుంబంలోని ముగ్గురు ఉద్యోగుల నుండి ఒక నెల జీతం రూ.మూడు లక్షలు సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల నిర్వహణకు అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నాయకులతో పాటు, జిల్లాలోని పార్టీ నాయకత్వ శ్రేణులు, ఒంగోలు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. కాల్ టు మమ్మీ సిపిఐ ఒంగోలు నగర సమితి కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు వందన సమర్పణతో ముగిసింది.

## వైసిపి నాయకులు నెల్లూరు వెంకటసుబ్బారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

నెల్లూరు 14వ డివిజన్ బాలాజీ నగర్‌లో వైసిపి నాయకులు నెల్లూరు వెంకటసుబ్బారెడ్డిని వారి నివాసానికి వెళ్లి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని వారు త్వరగా కోలుకోవాలని చంద్రశేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు.

## ప్రకృతి ప్రేమికుల కోసం మైపాడు బీచ్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మైపాడు బీచ్ ఉంది. బంగాళాఖాతం నేరాలు ఉన్న ఈ బీచ్ నెల్లూరు నుండి 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. శుభ్రమైన ఇసుకలు, ప్రశాంత వాతావరణంలో ప్రసిద్ధి సూర్యోదయం, సూర్యాస్తమయం సమయంలో ఎక్కడి దృశ్యాలు అద్భుతం. బోటింగ్, జట్ కింగ్ వంటి వినోదాలు అందు బాటులో ఉన్నాయి. హరిత రెస్టారెంట్ వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారు. అక్టోబర్ నుండి మార్చి వరకు యాత్రికులకు సందర్శించే కాలం అని బీచ్ యజమానులు చెప్తున్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చే 10వ తరగతిలో 590 మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

10 తరగతిలో 590 మార్కులు సాధించిన ఊటుకూరు పెద్దపాళెం గ్రామానికి చెందిన మీనంగారి తులసీరాం అనే విద్యార్థిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సన్మానించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా తులసీరాంను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఊటుకూరు పెద్దపాళెం గ్రామానికి చెందిన విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో గ్రూప్ ఫోటో దిగారు.

## ఎంపీకి కావలి వస్త్ర వ్యాపారుల వినతి పత్రం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

ఆదివారం ఎన్‌డిఏ కూటమి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని విట్స్ కాలేజీ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కావలి ఆర్యవైశ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు వస్త్ర వ్యాపారస్తులు కూడా ప్రముఖంగా కలిసి వారి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. వస్త్ర వ్యాపారస్తులకు అనుకూలంగా శబరి, యశ్వంతపూర్, సంఘమిత్ర, డబల్ డెక్కర్లు కావలిలో ఆపాలని వారు ఈ సందర్భంగా కోరారు. దాని పై స్పందించిన వేమిరెడ్డి తాను రైల్వే మంత్రిత్వ మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## సొంత లాభం కొంతమాని పేదలకు సేవ చేస్తున్న డాక్టర్ పోకల రవి స్ఫూర్తి అభినందనీయం

**జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

ప్రముఖ డాక్టర్ పోకల రవి డెల్టా హస్పిటల్ అదినేత ఆధ్వర్యంలో 45 డివిజన్, జేమ్స్ గార్డెన్, నెల్లూరు సిటీ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ పోకల రవి, డాక్టర్ పి సునీల్, డాక్టర్ కె భాస్కర్, డాక్టర్ ఎం బాలకృష్ణ, డాక్టర్ లావణ్యరెడ్డి పేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు విచ్చేసిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వైద్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకి విద్యాదానం గొప్పది. పోకల రవి గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్షిప్ ఇస్తూ విద్యాదానం చేస్తున్నారు. వారి సేవలను మరింత విస్తృతం చేస్తూ శనివారం చలివేంద్రం, ఆదివారం వైద్యశిబిరం నిర్వహిస్తున్నారన్నారు. ఈ చుట్టుపక్కల పేదలకు ఉచితంగా వైద్యం అందాలనే విధంగా ఈ మెగా వైద్య శిబిరం జరపడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో వ్యాధికి భయపడి చాలామంది డాక్టర్లు సర్వీస్ నిలిపివేసినా ప్రాణాలకు తెగించి వేలాది మందికి ప్రాణభిక్ష పెట్టారు రవి అనడంలో సందేహం లేదన్నారు. ఇక్కడికి విచ్చేసి వారి విలువైన సమయాన్ని ఆర్థిక లాభాన్ని పక్కనపెట్టి సేవలందిస్తున్న డాక్టర్లకు అభినందనలు తెలిపారు. డాక్టర్ రవి విలువైన సేవలు జిల్లా వ్యాప్తంగా అందే విధంగా వారు అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్ఫూర్తితో వారు ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్‌తో పాటు బలిజ సంక్షేమ నాయకుడు డాక్టర్ సుధా మాధవ్, బిస్ అధ్యక్షుడు అనిల్ కుమార్, ఏపీ కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, పాముూరు మధుసూదన్, మునిశేఖర్, జనసేన సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**యాగంటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో**
**టిడిపిలో చేరిన శ్యామరాజుపురం సర్పంచ్ తాటి రామారావు**



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 27)**

మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి తోనే సాధ్యం శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన తాటి రామారావు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శనివారం వైసీపీ నుండి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా తాటి రామారావును టిడిపి కండువాతో సాదరంగా పార్టీలోకి యాగంటి మల్లికార్జునరావు ఆహ్వానించారు. అనంతరం యాగంటి మాట్లాడుతూ నాటి జగన్ ఐదేళ్ల పాలనలో అరాచకం రాజ్యమేలిందన్నారు. సంక్షేమ పథకాలను ఎరవేసి లక్షల కోట్లను దోచుకున్నారన్నారు. జగన్ హయాంలో ఏ ఒక్క పరిశ్రమ రాష్ట్రానికి రాలేదని, దీంతో లక్షలాది మంది యువత నిరుద్యోగులుగా మిగిలారన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేసి రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్వీర్యం చేశాడన్నారు. జగన్ మోసపూరిత ప్రకటనలను ప్రజలు నమ్మడం లేదన్నారు. 11 సీట్లతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా రాష్ట్ర ప్రజలు జగన్ కు బుద్ధి చెప్పినా అతని ప్రవర్తనలో ఇంకా మార్పు రాలేదన్నారు. జగన్ శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మార్చుకున్నాడన్నారు. అవినీతికి పాల్పడి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకొని జైళ్ళపాలైన వైసిపి నాయకులను పరామర్శించడం సిగ్గుచేటున్నారు. మద్యం కుంభకోణంలో జగన్ కు జైలు జీవితం తప్పదన్నారు. అనంతరం తాటి రామారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితుడినై టిడిపిలో చేరినట్టు ఆయన పేర్కొన్నారు. వైసిపి పాలనలో శ్యామరాజు పురంలో ఏ ఒక్క అభివృద్ధి పని జరగలేదన్నారు. 2019 తర్వాత శ్యామరాజపురంలో అభివృద్ధి శూన్యమని, అభివృద్ధి కోసమే తాను తిరిగి టిడిపిలో చేరానన్నారు. శ్యామరాజుపురంను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో దుర్భాకుల ప్రసాద్, వీరు, మాగులూరినారయ్య, మేకల దాసు, జానకిరామయ్య, సింగు నాగేశ్వరావు, టీడీపీ చావా రామారావు, బట్టు శ్రీను, బుజ్జి, నాగేశ్వరావు, హనుమంత్, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంకు కళ్యాణమహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో జరిగే దివ్య కళ్యాణ మహోత్సవాల ఆహ్వాన పత్రికను ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సుబ్బారావు, సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ భక్తులకు స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపేందుకు అన్ని రకాల సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయడం కోసం దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహం పొందాలని మంత్రి ఆనం కోరారు. స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు దేవాదాయశాఖ అధికారులు, దేవస్థానం సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు.





# మత్స్యకారుల తరుపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా గంగపుత్రులకు యిచ్చిన మాట తప్ప లేదు

మత్స్యకారుల ఖాతాలలో రూ.20 వేలు వేట విరామ భృతి జమ

అభివృద్ధిని విస్మరించకుండా సంక్షేమ పథకాలు కొనసాగించడం చంద్రబాబుకే సాధ్యం

మత్స్యకారసేవలో కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)

నాటి స్వర్గీయ నందమూరి తారకరామారావు నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు మత్స్యకారుల సంక్షేమానికి పాటు పడుతున్నది తెలుగుదేశం పార్టీయేనన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాళెం గ్రామంలో ఆమె "మత్స్యకార సేవలో" పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊటుకూరు పెద్దపాళెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి స్థానిక మత్స్యకారులు ఘనస్వాగతం పలికి స్థానిక వెంకయ్య స్వామీ ఆలయంలో పూజలు నిర్వహించారు. మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. దారి పొడుగూతా పూల వర్షం కురిపించి అభిమానాన్ని చాటుకుంటూ విజయోత్సవ ర్యాలీని తలపించారు. భారీ గజమాల మరియు విన్నూత్నంగా చేపల మాలతో మత్స్యకార నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఘనంగా సన్మానించారు.

### మత్స్యకారుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ 20 వేల రూపాయల వేట నిషేధకాల భృతిని గంగపుత్రుల ఖాతాలలో జమ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కోవూరు నియోజకవర్గ మత్స్యకారుల తరుపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ పథకాలు అమలు చేయగల సామర్థం చంద్రబాబు నాయుడు గారికే వుందన్నారు. మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ఫిషరీస్ అధికారులు చొరవ తీసుకొని మత్స్యకారుల సంక్షేమం కోసం ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. స్థానిక సర్పంచ్ చేసిన వినతి పై స్పందిస్తూ మత్స్య సంపదను సకాలంలో మార్కెట్ కు తరలించుకునేందుకు వీలుగా సముద్రం వరకు సిమెంట్ రోడ్డు వేస్తానని హామీ యిచ్చారు. గతంలో కోవూరు నియోజకవర్గంలో 3 వేల 28 మందికి 3 కోట్ల 2 లక్షల 80 వేల రూపాయలు ఇస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక 3 వేల 102 మంది గంగపుత్రులకు 6 కోట్ల 20 లక్షల 40 వేల రూపాయలు వేట విరామ భృతిగా ఇవ్వడం తమ ప్రభుత్వ ఘనతగా కొనియాడారు. అనంతరం అధికారుల సమక్షంలో మత్స్యకార నాయకులకు 6 కోట్ల 20 లక్షల 40 వేల రూపాయల విలువ చేసే చెక్కు అందించారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

స్థానిక నాయకులు అధికారులు పరస్పర సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటు పడాలని హితోపదేశం చేశారు. వితంతు పెన్షన్ నమోదులో సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రతి నెల 1 వ తేదీన క్రమం యిచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అక్క చెల్లమ్మలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలెండర్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని నాయకులు, అధికారులను కోరారు. రానున్న విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక సదుపాయాలతో తల్లిదీవెన పథకం అందించేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి జాడే లేని ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో గుంతల రహిత రోడ్లు, గ్రామాలలో జరుగుతున్న నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. కోవూరు నియోజకవర్గంలో 22 వేల వరకు నిరక్షరాస్యులు వున్నారని సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమంలో స్థానిక నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. 2,500 ద్వారా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వయోజన విద్యా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకార నాయకులు నాయకుల తో పాటు ఫిషరీస్ జెడి నాగేశ్వరరావు, బుచ్చి ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మెన్లు మోర్ల సుప్రజ, నస్రీన్ ఖాన్, ఊటుకూరు పెద్దపాళెం గ్రామ సర్పంచ్ మేకల శేషమ్మ, ఎంపిటిసి బుజ్జమ్మ, జెడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, ఇందుకూరుపేట మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోడూరు కమలాకర్‌రెడ్డి, టిడిపి మండల నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, కోవూరు టిడిపి నాయకులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మండలాధ్యక్షుడిగా బచ్చల కోటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 27)

వైసీపీ మండల అధ్యక్షుడుగా బచ్చల కోటేశ్వరరావు ముప్వ చింతల గ్రామానికి చెందిన బచ్చల కోటేశ్వరరావును పార్టీ అధిష్టానం ప్రకటించింది. కోటేశ్వరరావు గత దశాబ్ద కాలం నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించటంతో పాటు యువకునిగా పార్టీలో చురుగ్గా పనిచేస్తుండడంతో పార్టీ అధిష్టానం గుర్తించినట్లు పార్టీ కార్యకర్తలు తెలిపారు. మండల అధ్యక్షునిగా ప్రకటించడం పై కోటేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి తన మీద పెట్టిన నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎంపిక చేయటం తనకు సంతోషంగా ఉందని అన్నారు. వైయస్సార్ పార్టీ అభిమానులు, కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీ అభివృద్ధికి మండలంలో తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బచ్చల కోటేశ్వరరావు తెలిపారు.

## శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు కుటుంబ సభ్యులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని ఆదివారం మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు, కుమార్తె అల్లుడు ఫణికుమార్ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈఓ శ్రీనివాసరావు స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందజేశారు.

## ఒంగోలు రైల్వే పోలీసులు విస్తృత తనిఖీలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)

ఆంధ్రప్రదేశ్ రైల్వే డిఐజి సత్య ఏసుబాబు ఆదేశాల మేరకు ఆదివారం ఒంగోలులోని రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా గుంతకల్లు రైల్వే ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రైల్వే జోన్ అధికారి మురళీధర్ పర్యవేక్షణలో గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ షేక్ మౌలా షరీఫ్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ కే మధుసూదన్ రావు వారి సిబ్బందితో కలిసి మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు సుమారు 800 వరకు అనుమానితులను ఎంఎస్‌డిసి డివైస్ ద్వారా తనిఖీ చేయటం జరిగిందని,ఈ విధంగా తనిఖీలు చేయడం వల్ల వేసవి కాలంలో జరిగే నేరాలను అరికట్టువచ్చని జిఆర్పి ఇన్స్పెక్టర్ షేక్ మౌలా షరీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆటోలో ప్రయాణించే వారు ఎవరైనా అనుమానాస్పదంగా కనపడితే వెంటనే సంబంధిత రైల్వే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సబ్ ఇన్స్‌పెక్టర్ కె మధుసూదన్‌రావు ఆటో డ్రైవర్లకు ఆదేశించారు.

# ఉగ్రవాదుల అంతం... జనసేన పంతం....

- జనసేన ఆధ్వర్యంలో మౌన దీక్ష - భారిగా పాల్గొన్న యువకులు
- పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నిరసన

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 27)

ప్రకాశంజిల్లా పొదిలి పట్టణంలో జనసేన నాయకులు హల్ చల్ జహీర్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్‌లో తలపెట్టిన జనసేన మౌనదీక్షకు భారిగా మద్దతు లభించింది. కుటమి నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక నోటికి నల్లరిబ్బన్లు కట్టుకొని ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపాలని ప్లకార్డులను ప్రదర్శించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలను తుచా తప్పకుండా పాటిస్తు జనసేనాని నిర్ణయాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి నాగరాజు, జనసేన కార్యకర్త జహీర్, నాగార్జున యాదవ్, షేక్ మదర్‌వలి, షఫీ, లోకేష్ నాయుడు, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా టీడీపీ మైనార్టీ నాయకులు యాసిన్, టిడిపి నాయకులు బొడ్డు సుబ్బయ్య, ముని శ్రీను, మన్సూర్, నిఖిల్, సుమంత్, పవన్, ఆరిఫ్, రామ్స్, నారాయణ, షబ్బీర్, ఉమ మహేష్, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## కావలి ఎమ్మెల్యే ఆఫీసు ను సంప్రదించండి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)

వీపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గంలోని 155 మంది విభిన్న ప్రతిభావంతులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ సమకూర్చామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని విట్స్ కాలేజ్ ఆవరణములో జరిగిన ఎన్ డి ఏ ఆత్మీయసమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ట్రైసైకిళ్లు తమ ట్రస్టు ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. కావలిలో ఇంకా అర్హులైన ప్రతిభావంతులు ఉంటే ఆధార కార్డు వికలాంగుల సర్టిఫికెట్లతో ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదిస్తే వారికి ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.













# ఏకగ్రీవంగా జిల్లా ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నిక

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)**

ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎన్నికలు ప్రకాశం జిల్లా ఫైనాన్సియల్ కాంప్లెక్స్ ఒంగోలు నందు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలకు నెల్లూరు జిల్లా ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి కిరణ్ కుమార్ వ్యవహరించగా ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా మార్కాపురం సబ్ ట్రెజరీ అధికారి యన్ వి కృష్ణ, కార్యదర్శి గా ఒంగోలు జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న పి అంకబాబు, సహాధ్యక్షులుగా గిద్దలూరు సబ్ ట్రెజరీ అధికారి పివియల్‌యన్ వరకుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కె లావణ్య, ఉపాధ్యక్షులుగా జిల్లా ట్రెజరీలో సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న బి అక్కేశ్వరరావు, పొదిలి సబ్ ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న యస్ కె కరిముల్లా, కె వెంకటేశ్వర్లు, మహిళా సంయుక్త కార్యదర్శులుగా జిల్లా ట్రెజరీలో జూనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న పి హేమలత, సంయుక్త కార్యదర్శులుగా కనిగిరి సబ్ ట్రెజరీలో జూనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న కె ప్రసాద్ చంద్ర, ఎర్రగొండపాలెంలో జూనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న డి అనిల్, కోశాధికారిగా జిల్లా ట్రెజరీ లో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కె రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కందుకూరు సబ్ ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న సి హెచ్ ఫణీంద్ర, జిల్లా ట్రెజరీలో ఆఫీసు సబార్డినేట్‌గా పనచేస్తున్న ఐ కిషోర్ బాబు, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ ఎన్నికలకు ఉప ఎన్నికల అధికారిగా సిహెచ్ విజయకృష్ణ, పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమణారెడ్డి హాజరవగా రాష్ట్ర నాయకులు పాముల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



**నూతన కార్యవర్గానికి అభినందనలు**

ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లాకు నూతనంగా జరిగిన ఎన్నికల్లో ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గాన్ని ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన యన్‌వి కృష్ణ, కార్యదర్శి పి అంకబాబు, ఇతర కార్యవర్గ సభ్యులను అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రెజరీ ఉద్యోగులకు ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.

# మంత్రి ఆనంను కలిసిన నూతన కమిషనర్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

నెల్లూరు నగరంలోని రాష్ట్ర దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నూతనంగా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వై ఓబులేసు నందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కమిషనర్ నందన్ ను అభినందించి, నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఫొటో



# పేదరికం లేని సమాజం కోసం మార్గదర్శి - బంగారు కుటుంబంలో భాగస్వాములు కండి కలెక్టర్ ఆనంద్ పిలుపు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

పేదరికం లేని సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన మార్గదర్శి - బంగారు కుటుంబం పథకంలో ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా భాగస్వాములు కావచ్చని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఆదివారం ఆయన మార్గదర్శి - బంగారు కుటుంబం పథకం గురించి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు ఒక లక్ష కుటుంబాలలో సహాయం అవసరం ఉన్న కుటుంబాలుగా గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు , సేవా భావం కలిగిన వారు ఈ పథకంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావచ్చని కలెక్టర్ అన్నారు. జిల్లాలోప్రతి శాఖ కనీసం 10 మందిని మార్గదర్శి- బంగారు కుటుంబం పథకంలో పేదవారికి సహకారం అందించే విధంగా భాగస్వాములయ్యేటట్లు అవగాహన కల్పించాలన్నారు. ఎవరినీ బలవంతంగా ఈ పథకంలో చేర్చవద్దని, ఇది కేవలం స్వచ్ఛంద పథకమేనని అన్నారు. పేద కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి ఆ కుటుంబాలను దత్తత తీసుకోవడం, వారికి మార్గదర్శకులుగా ఆర్థిక సహకారం అందించడం సంపద,ఆరోగ్యం సృష్టించటం ద్వారా సంతోష్ ఆంధ్రప్రదేశ్ చేయాలన్నారు. కుటుంబాలలో అవసరాలను గుర్తించి సహకారం అందించటం , వ్యాపార రుణాలు ఇప్పించటం , యువతకు కెరీర్ గైడెన్స్ అందించడం , కుటుంబాలలో, గ్రామాలలో, సమాజంలో అవసరాలను గుర్తించి ఆర్థిక సహాయం అందించటం ద్వారా సమస్యలను పరిష్కరించడం,వారితో అనుబంధం పెంపొందించుకోవడం ద్వారా సేవలందించవచ్చు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఈ పథకంలో అవకాశం ,ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనలో బాగా స్వాములు అయి పేదరికం లేని జిల్లాగా మార్చాలన్నారు.

# మాజీ మంత్రి సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 27)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఆ పార్టీ నాయకులు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి మన్నెం చిన్న వెంకటేశ్వర్లు, కట్ట మాధవరావు, మాజీ కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, మండల జేఏసీ కన్వీనర్, తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







# పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించండి

## మంత్రి స్వామికి వినతి పత్రం అందజేత



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 27)**

పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామిని నాయుడుపాలెంలోని ఆయన స్వగృహంలో పలువురు రైతు నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లబల్లి పొగాకు రైతుల గురించి వివరించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి సంబంధిత వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేయమని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాను నల్లబెల్లి విషయంతో పాటు వర్జీనియా సిగరెట్ గురించి కూడా వేలం కేంద్రాలలో జరుగుతున్నటువంటి సమస్యలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు మంత్రి స్వామి చెప్పారు. బడుగు, బలహీనవర్గాల రైతులను ఆదుకునే విషయంలో ముఖ్యమంత్రి శ్రద్ధ చూపిస్తున్నారని వివరించారు.

# కేంద్రంతో మాట్లాడి న్యాయం చేస్తాం

## నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 27)**

కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మధుసూదన కుటుంబానికి న్యాయం చేస్తానని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎన్ డి ఏ కూటమిలో కావలిలో విట్స్ కాలేజ్ ఆవరణలో జరిగిన జరిగినఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదన్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఆయనతోపాటు కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తో కలిసి తో కలిసి వారి కుటుంబ సభ్యులు. పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధుసూధన ఆయన భార్య ఇద్దరు సాఫ్ట్వేర్లు ఇంజనీర్లని అందులో మధుసూదన్ చనిపోవడంతోటి ఒకరి జీతం పూర్తిగా కోల్పోయారని, ప్రస్తుతం ఇంకొకరి జీతం వస్తుందని ఆయన ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వంతోప్రభుత్వంతో మాట్లాడి వారి కుటుంబానికి ముఖ్యంగా మధుసూదన్ భార్యకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు తన వంతు తీవ్రంగా కృషి చేస్తానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పది లక్షల రూపాయల చెక్కు ను ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నేతలు



# పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య ప్రవేశాలకు నేటి నుండి దరఖాస్తుల స్వీకరణ

**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఏప్రిల్ 27)**



నూజెండ్ల మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 2025 -26 విద్యా సంవత్సరంలో ఉచిత విద్యను అభ్యసించడానికి ,ఒకటవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్టు మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర తెలిపారు, ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 121 ప్రకారం ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లు దారిద్ర రేఖకు దిగువుగా ఉన్న పిల్లలను ఉచితంగా చేర్చుకోవాల్సి ఉన్నది, దీనిలో షెడ్యూల్ కులాలు 10 శాతం, షెడ్యూల్ తెగలు 4 శాతం , బలహీన వర్గాలు మరియు మైనార్టీలు 6 శాతం, అనాధలు విభిన్న ప్రతిభావంతులు, హెచ్ఐవి బాధితుల పిల్లలకు 5 శాతం ప్రైవేటు పాఠశాలలో విద్య అభ్యసించడానికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు, ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ, రేషన్ కార్డ్, పాస్పోర్ట్ ఫోటో తో ఏప్రిల్ 28 ,2025 నుండి మే 15 ,2025 తేదీ లోపు, సమీపం లోని సచివాలయాలు, నెట్ సెంటర్లు ,మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆన్లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న పాఠశాలలో ప్రవేశానికి విద్యార్థులు జూన్ 2, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి 5 సంవత్సరాలు వయసు నుండి ఉండాలన్నారు.

# జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఉప్పు మస్తాన్‌రావు చిత్రపటానికి నివాళు లర్పించిన జర్నలిస్టులు, నాయకులు**







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 27)**

జర్నలిస్ట్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వినుకొండ నియోజకవర్గం జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ స్వర్గీయ ఉప్పు మస్తాన్రావు నాలుగో వర్ధంతి సభ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివారం నిర్వహించారు. వినుకొండ జర్నలిస్టులు, నాయకులు, అభిమానులు మస్తాన్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కరోనా సమయంలో విధులు నిర్వహిస్తూ కరోనా బారిన పడి జర్నలిస్టు మస్తాన్రావు మృతి చెందడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరోనా సమయంలో జర్నలిస్టులో విధులు నిర్వహిస్తూ కరోనా బారిన పడి మరణించడం జరిగిందన్నారు. కరోనాతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలను నాటి ప్రభుత్వం ఆదుకుంటామని హామీ ఇచ్చి మరిచిందన్నారు. కరోనా బారిన పడి మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరోనా బారిన పడి మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ జర్నలిస్టులు రాజవరపు ప్రకాష్ రావు, లగడపాటి వెంకట్రావు, యార్లగడ్డ ఆజాద్, గంట కోటేశ్వరరావు, దేవి శెట్టి కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, శ్రీను, నాయకులు పివి. సురేష్ బాబు, ఆర్, శ్రీనివాసరావు, గంధం కోటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, మల్లెల ప్రసాదు, పొట్లపాడు సాయిబాబా, అడపాల వెంకటేశ్వర్లు, కోకా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి రోజున అన్నదానం చేసిన భాస్కర్

# పెళ్లి రోజు అని బర్తడే అని వృధా ఖర్చు చేయకండి



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 27)**

భాస్కర్ 108 అంబులెన్సులో విధులు నిర్వహిస్తూ ఆదివారం తన పెళ్లి రోజు సందర్భంగా నలుగురికి కడుపు నిండా అన్నం పెట్టారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మీరు కూడా బర్తడే, వెడ్డింగ్‌డే అని అనవసర ఖర్చులు చెయ్యకుండా ఆకలి ఉన్నవారికి అన్నం పెట్టండన్నారు. మనకు ఉన్నంత లోనే సహాయం చెయ్యండి అని, మీరు కూడా సహాయం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నానని భాస్కర్ తెలిపారు. తన మంచి మనసుకి మంచి ఆలోచనకి పలువురు ప్రశంశించారు.

# ఘనంగా ఆకుపాటి వెంకటేష్ జన్మదిన వేడుకలు

**ఆకుపాటి పొంగళ్ళ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు**
**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు**

















**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 27)**

వల్లూరమ్మ దేవస్థానంలో పొంగళ్ళ కార్యక్రమాన్ని జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. అనంతరం పలువురు నాయకులు ఆకుపాటి వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన నాయకులు కంది రవిశంకర్, సిఐడి డిఎస్పీ ధనుంజయుడు, ఒంగోలు మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీను, ఒంగోలు మాజీ ఏఎంసి చైర్మన్ ఘనశ్యామ్, గొర్రెపాటి శ్రీను, అక్షోభ్య డెవలపర్స్ బాలిశెట్టి నాగేశ్వరరావు, ఒంగోలు జనసేన పార్టీ కార్పొరేటర్, నగర అధ్యక్షులు మలగా రమేష్, రాష్ట్ర కాట్వా నాయకులు, కనిగిరి పాయింట్ ఆఫ్ కాంట్రాక్ట్ నియోజకవర్గ జనసేన లీడర్ వరికూటి నాగరాజు, పారిశ్రామికవేత్త గాజుల రాము, డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ శ్రీనాథ్, వివేక్, వల్లూరమ్మ దేవస్థానం ఈవో రమేష్, గొట్టిపాటి నాగేశ్వరరావు, ఆమంచి రాజేంద్ర, చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకటరావు, సీనియర్ నాయకులు కోలా ప్రభాకర్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు కోనపురెడ్డి శివశంకర్, , ఉపాస్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి శ్రీనివాసరావు, డాక్టర్ ఏ శ్రీనివాసరావు, డాక్టర్ పవన్ కుమార్, సాయి శశిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్ కిరణ్మయి, ఆడిట్ అసోసియేషన్ సభ్యులు ఎం వెంకటేష్, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రమణయ్య, ప్రకాశం జిల్లా కేఆర్ అడ్మిన్ రామ్మోహన్, కందుకూరు కళ్యాణ్ మిత్రబృందం, చైతన్యరెడ్డి, రమణారెడ్డి, ఇరిగేషన్ అధికారి, డి శ్రీనివాసరావు, రమణారావు, పలువురు అడ్వకేట్స్ పలువురు కళాశాలల కరస్పాండెంట్లు, పలువురు సబ్ ఇన్స్పెక్టర్లు, రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైన ఆకుపాటి మిత్రులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# శివశక్తి ఫౌండేషన్ ద్వారా కులమతాలకు అతీతంగా సేవలు

## శివశక్తి ఫౌండేషన్ కంటి శుక్లాల వైద్య శిబిరానికి విశేష స్పందన

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 27)**

తమ కుటుంబ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న శివశక్తి ఫౌండేషన్ ద్వారా రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. భవిష్యత్తులోనూ ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి సేవా కార్యక్రమాలు విస్తరించాలని ప్రణాళిక రూపొందించారన్నారు. సెంటు భూమి, ఇల్లు లేని ఎస్టీలకు శివశక్తి ఫౌండేషన్ సేవలందిస్తుందని అన్నారు. వినుకొండ గంగినేని కల్యాణ మండపంలో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్, పెదకాకానిలోని శంకర కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శుక్లాల వైద్య శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఇక్కడ పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసిన వారికి శంకర కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనే యులు ఇప్పటి వరకు తమ ఫౌండేషన్ ద్వారా 40 వేల మందికి పైగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. ఇకపైనా కూడా ఈ శిబిరాలు పెద్దఎత్తున నిర్వహిస్తామన్నారు. శుక్లాల శస్త్రచికిత్సతో పాటు కంటి పొరలు తొలగించే చికిత్సలు చేయిస్తామన్నారు. 1998లో సేవా భావంతో జన్మభూమి రుణం తీర్చుకుందామని ఈ సేవా కార్యక్రమాలను మొదలుపెట్టినట్లు తెలిపారు. అలానే పేదరకంలో ఉండి ప్రతిభ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉన్నత విద్య, సివిల్స్, గ్రూపు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు కూడా శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం, ప్రోత్సాహకం అందిస్తామన్నారు. మనప్రాంతం నుంచి ఎక్కువమంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, గ్రూప్-1 అధికారులుగా దేశవ్యాప్తంగా సేవలు అందించే స్థాయికి వినుకొండ, పల్నాడు నుంచి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలో ఉన్న అన్నింటికీ వినుకొండలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తామన్నారు. భవిష్యత్తులో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మిత్రులందరి సహకారంతో మంచినీటి పథకానికి నిధులు తీసుకొస్తామని, వినుకొండ పట్టణంలో ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి మంచినీళ్లు ఇస్తామన్నారు. కొత్త పైప్‌లైన్లు వేయిస్తామని, నాగార్జునసాగర్ నీటిని ఎన్నెస్పీ కాల్వ నుంచి అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ వేసి కలుషితం లేకుండా మూడు చెరువులను అనుసంధానంతో పెద్దచెరువు చేసి 365 రోజులు నీళ్లిచ్చే విధంగా భవిష్యత్తులో శాశ్వత మంచినీటి పథకం తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాల వలన రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కార్పొరేషన్ల రుణాలు ఇవ్వకుండా నిలిపివేశారని, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు కూడా వేయలేదని, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ఏమయ్యాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ఇవ్వబోతుందని, అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పెమ్మసాని నాగేశ్వరరావు, పివి సురేష్ బాబు, గంగినేని రాఘవ, దాసరి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు శంకర కంటి ఆస్పత్రి వైద్యులు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వైద్యులు, ఆర్ఎంపి డాక్టర్లు, అధికారులు, శివశక్తి ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com